


# త్రీ వే కార్డింగ్ ఫూట్

## ఈ టుటోరియల్ లో మీరు ఉషా త్రీ వే కార్డింగ్ ఫూట్ ని ఉపయోగించటం ఎలాగో నేర్చుకుంటారు.







పేరుకి తగినట్టుగానే ఈ పాదం ఒకేసారి మూడు ఫైన్ కోర్డ్స్ తో కుట్టేందుకు వీలు కల్పిస్తోంది, అది స్ట్రయిట్ లైన్ కావచ్చు లేదా డెకరేటివ్ ఇంట్రికేట్ డిజైన్స్ ఫోలో చేస్తూ కావచ్చు.

ముందు మనం ఈ పాఠం నేర్చుకోవటానికి కావల్సినవి తీసుకుందాం. అవును, మీకు ఉషా జానోమ్ కోర్డింగ్ ఫూట్, కోర్డ్స్ కావాలి, అదే రంగు లేదా వేరే రంగులవి అయినా తీసుకోవచ్చు. దారం కావాలి. ఇది కూడా అదే రంగు లేదా మీకు చూపించుకోవటానికి కాంట్రాస్ట్ గా ఉండాలి, అనుకుంటే వేరే రంగు ఉపయోగించుకోవచ్చు, చివరిది కానీ ఆఖరిదికాదు, ఒక గుడ్డముక్క, దీనిపైన మీ మొదటి రౌండ్ కోర్టింగ్ చేస్తారు.

గుడ్డ పొడవుకి నాలుగు రెట్లు తాడుని కొలిచి కట్ చేసుకోవాలి. ఇలాగే తాడు మరో రెండు పొడవులకి కట్ చేసుకోవాలి. మీరు ఇందులో చూడండి మేము రెండు పసుపుతాళ్లని, ఒక ఆకుపచ్చతాడుని ఈ పాఠం కోసం ఉపయోగిస్తున్నాం.

అయితే మీరెప్పుడూ ఈ త్రీ వే కోర్డింగ్ ఫూట్ ని ఉపయోగించటానికి మూడు తాళ్లనీ ఉపయోగించాల్సిన అవసరంలేదు. మీరు కోరుకున్న ఎఫెక్ట్ ని బట్టి ఒకటి లేదా రెండు లేదా మూడు తాళ్లని ఒకేసారి ఉపయోగించవచ్చు.

సాధారణ ప్రెసర్ ఫూట్ ని తొలగించి 3 వే కోర్డింగ్ ఫూట్ ని అమర్చండి















నేను ఎలా క్లిప్ కింద మొదటి తాడుని దూర్చుతున్నానో చూడండి, దాన్ని మొదటి గ్రూవ్ లోనికి దూర్చాలి. దీన్ని గ్రూవ్ లోకి పంపటానికి మీరు కొద్దిగా పట్టుకుని లాగాలనుకుంటాను. రెండు, మూడు గ్రూవ్స్ లో పెట్టేందుకు రెండు, మూడు తాళ్లకి కూడా ఇలాగే చెయ్యాలి. చూడండి మీ దగ్గరున్న మూడు తాళ్ల పొడవు సమానంగా ఉండాలి. అంటే సుమారు రెండు అంగుళాలు, పాదం వెనుక,... ఇలా.

ఇప్పుడు పాదం ఉపయోగించటానికి సిద్ధంగా ఉంది, కానీ మీరు కుట్టటం మొదలుపెట్టటానికి ముందు మీ మెషిన్ ని సెట్ చేసుకోవాలి. పాటర్న్ సెలక్టర్ లో డయల్ మీద డి స్టిచ్ ని ఎంపిక చేసుకోండి, స్టిచ్ లెంగ్త్ 2 సెలక్ట్ చేసుకోండి.

తరువాత, గుడ్డముక్కని కార్డింగ్ ఫూట్ కింద పెట్టి పాదాన్ని దించాలి. త్వరగా కుట్టాలని ఆత్రుతగా ఉందా? ఇప్పుడు కుట్టే సమయం వచ్చింది.

మీరు మరొక అంచుకి వచ్చాక, కొంచెం ఎక్కువ తాడుని వదిలి, మిగిలిన దాన్ని కట్ చేసేయండి.

ఇది బియాస్ కార్డింగ్ – మీ కోర్డింగ్ పాటర్న్స్ ఇంకా అందంగా కనిపించటానికి ఇప్పుడు మీరు రకరకాల కుట్లను ఉపయోగించవచ్చు. ఇప్పుడు ఇక్కడ మరొకటి చేద్దాం.

డయల్ ని స్ట్రెత్ స్టిచ్ కి తిప్పండి లేదా ఎస్ ఎస్ మార్కింగ్ కి తిప్పండి స్టిచ్ డి ని ఎంచుకోండి.

మీ గుడ్డని పాదం కింద పెట్టండి, ఇంతకుముందులాగే కుట్టటం మొదలుపెట్టండి, కానీ ఇప్పుడు వేరే కుట్టుతో కుట్టండి. కుట్టటం అయ్యాక, మిగిలిపోయిన అదనపు తాళ్లన్ని కట్ చేయండి.

నాప్కిన్స్ నుండి కుషన్ కవర్స్ వరకు, గార్మెంట్స్ వరకు దేనికైనా ఉపయోగపడేలా కోర్డింగ్ ఒక డిజైన్ ఎలిమెంట్ గా, గొప్ప 3డి రూపాన్ని ఇస్తుంది. మీరు బాగా ఉపయోగించేటట్లైతే కొంచెం నాటకీయంగా ఉండే టెక్చర్డ్ ఎఫెక్ట్ ని జోడిస్తుంది. మీకు ఈ పాఠం నచ్చిందని భావిస్తున్నాం. ఇప్పుడు ప్లెయిన్ క్లాత్స్ తీసుకుని వాటిని అందంగా కుట్టండి. మీ బట్టలు ప్రిస్టీన్ గా, మోనోటోన్ గా ఉండాలనుకుంటే అదే రంగు తాళ్లతో యాక్సెంట్ చేయటంకంటే ఉత్తమమైన పనిలేదు. ఇది అందంగా కనిపిస్తుంది. బొహేమియన్ అయిన వారి కోసం అందమైన హ్యూస్ ని ఎంచుకోండి, మీ సొంత అభిప్రాయాలు ప్రతిబింబించేలా బోల్డ్ కాంట్రాస్ట్స్ ని చేయండి. ఇది సరదా సమయం.... సంతోషంగా కార్డింగ్ చేయండి.